## భాష్యం జెఇఇ మెయిన్స్ ర్యాంకర్‌కు సిఎం అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా చదివితే విజేతలుగా నిలుస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఐఐటి జెఇఇ మెయిన్స్ 2018 ఫలితాల్లో ఆలిండియా ర్యాంక్ సాధించిన భాష్యం విద్యార్థి డి.భరత్‌ను ఆయన బుధవారం అభినందించారు. ఆలిండియా స్థాయిలో 360 మార్కులకు 345 మార్కులు సాధించి ఆలిండియా 2వ ర్యాంకును, ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 8వ ర్యాంకును కైవసం చేసుకున్న భరత్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి దేశ, రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. కారక్రమంలో సాంకేతిక విద్యా శాఖ కార్యదర్శి ఉదయలక్ష్మీ, భాష్యం ఐఐటి జెఇఇ అకాడమీ ప్రిన్సిపల్ విద్యాసాగర్, డీన్ సత్యప్రసాద్, ఐఐటి ప్రోగ్రామర్ ఆనంద్ పాల్గొన్నారు.



ఐఐటి జెఇఇ మెయిన్స్ 2018 ఫలితాల్లో ఆలిండియా ర్యాంక్ సాధించిన భాష్యం విద్యార్థి డి.భరత్‌ను అభినందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

## విభజన హామీలు అమలయ్యే వరకూ పోరాటం

– విశాఖ పాదయాత్రలో విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి – కూర్మన్నపాలెం, విశాఖ

విభజన హామీలు అమలయ్యేవరకూ పోరాటం చేస్తామని రాజ్యసభ సభ్యుడు, వైసిపి నాయకుడు విజయసాయిరెడ్డి తెలిపారు. విభజన హామీలు అమలు చేయాలని, జగన్ పాదయాత్రకు సంఘీభావంగా విశాఖలో బుధవారం అగనంపూడి వద్ద వైసిపి ఆధ్వర్యాన ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లపాటు బిజెపితో స్నేహం చేసిన చంద్రబాబు విభజన హామీలు ఎంతవరకూ అమలుకు కృషి చేశారని ప్రశ్నించారు. నలభై ఏళ్ల రాజకీయ అనుభవముందని చెప్పుకునే చంద్రబాబు రాజధాని నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేకపోయారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉండి పోరాడుతున్నారని తెలిపారు. హోదా కన్నా ప్యాకేజీయే మంచిదని చంద్రబాబు చెప్పారని, ఎవరైనా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపడితే అరెస్టులు చేశారని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడటంతో యుటర్న్ తీసుకొని హోదా కోసం పోరాడుతున్నారని, ఇది ప్రజలు నమ్మబోరని తెలిపారు. 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటుగా విశాఖకు రైల్వేజోన్ వచ్చి తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త తైనాల విజయకుమార్, విశాఖ నగర అధ్యక్షులు మళ్ళ విజయప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త గుడివాడ అమరనాథ్, గాజువాక నియోజకవర్గం ఇన్‌ఛార్జి తిప్పల నాగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ ర్యాంకర్ల మనోగతాలు

ప్రజాశక్తి యంత్రాంగం

బుధవారం వెల్లడించిన ఎంసెట్ టాప్ ర్యాంకర్లు తమ మనోగతాన్ని ప్రజాశక్తితో పంచుకున్నారు. మెడికల్ ఇంజనీరింగ్‌ల్లో టాప్ టెన్ ర్యాంకులు తెచ్చుకున్న పలువురి అభిప్రాయాలను ఈ దిగువ ఇస్తున్నాం.

### న్యూరోసర్జన్ కావడమే లక్ష్యం



త్వరలో తాను నీట్ పరీక్ష రాసి పాసై, ఢిల్లీ ఎయిమ్స్‌లో న్యూరో సర్జన్ చేయాలనే కోర్కె ఉందని..ఎంసెట్ మెడికల్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించిన విశాఖ దొండపర్తికి చెందిన జంగాల సాయిసుప్రియ ప్రజాశక్తికి చెప్పారు. తన అన్నయ్య సాయివిహార్ గత ఏడాది నీట్ పరీక్ష రాసి ఆలిండియా స్థాయిలో 680 ర్యాంక్ తెచ్చుకున్నాడని, అన్నయ్య కష్టాన్ని చూసి నేను మరింతగా కష్టపడ్డానని ఆమె తెలిపారు. ప్రస్తుతం అన్నయ్య పూణెలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసిస్తున్నాడని చెప్పింది. రాత్రీ, పగలు అత్యంత ఇష్టంగా, ప్రణాళిక ప్రకారం చదవబట్టే ఎంసెట్‌లో స్టేట్ ఫస్ట్ సాధించగలిగానని చెప్పారు. కుటుంబ సభ్యుల ఆశీస్సులు తనకు ఎంతగానో లభించాయని సంతోషం వ్యక్తం చేసింది. శ్రీచైతన్య కాలేజీ ఆశీల్‌మెట్టలో తాను చదువుకున్నానని తెలిపింది. సుప్రియ తండ్రి జంగాల గుప్త మాట్లాడుతూ.. 'చాలా బాగా కష్టపడి తన కుమార్తె చదివిందని, తాను పాలవసల పవర్‌ప్లాంట్ (ఇండిగా)లో డిజిఎం సివిల్ ఉద్యోగం చేస్తున్నాని తెలిపాడు.

**సాయిసుప్రియ, ఎంసెట్ మెడికల్ ఫస్ట్ ర్యాంకర్.**

### న్యూరాలజిస్ట్ అవుతాను



ఎంసెట్ అగ్రికల్చర్ మెడిసిన్‌లో స్టేట్ 2వ ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉంది. వైద్య వృత్తిలో రాణించాలని ఉంది. న్యూరాలజిస్ట్ అవుతాను. నాన్న సీతారాముడు, అమ్మ వెంకటలక్ష్మి. మా స్వస్థలం ఆదోని. నా విజయం అమ్మదే. నేను ఉన్నత స్థాయిలో ఉండాలని అమ్మ కలలు కనేది. 1 నుంచి 7వ తరగతి వరకు ఆదోనిలో చదివాను. 8వ తరగతి శ్రీ చైతన్య, 9, 10వ తరగతులు నారాయణలో చదివాను. ఇంటర్ బైపిసి హైదరాబాద్ కూకట్‌పల్లిలోని హైదర్‌నగర్‌లో చదివాను. ఇక్కడి లెక్చరర్లు వి.శ్రీనివాసరావు, కె.వసంతరావు, సుబ్బారావు ప్రోత్సాహం మరువలేను. కాలేజీలో ఇచ్చిన మెటీరియల్, అడిషనల్ మెటీరియల్ ర్యాంకు సాధించడానికి ఎంతో ఉపయోగపడ్డాయి.

**– గంజికుంట శ్రీవాత్సవ్, మెడికల్ స్టేట్ 2వ ర్యాంకర్**

### డాక్టర్ కావాలన్నదే ధ్యేయం



గొప్ప డాక్టర్ కావాలనేదే నా జీవిత ఆశయం. తద్వారా ఎందరో పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి కృషి చేస్తా. కష్టపడి చదివి ఎంసెట్‌లో మూడో ర్యాంకు సాధించా. విజయవాడ గాయత్రి నగర్‌లోని చైతన్య ఒలింపియాడ్‌లో కోచింగ్ తీసుకున్నా. అక్కడే ఇంటర్మీడియట్ పూర్తిచేశా. నా తల్లిదండ్రులు.. కె.రావి సుబ్రహ్మణ్యేశ్వర్, సుధా మాధురి. ఇద్దరూ వృత్తిరీత్యా వెటర్నరీ డాక్టర్లు. గొప్ప డాక్టర్ కావాలనేది నా కోరిక. తల్లిదండ్రులు మెడికల్ లైన్‌లో ఉండటంతో ఆసక్తి మరింత పెరిగింది. క్రమబద్ధంగా చదవటంతో మెదటి ప్రయత్నంలోనే 3వ ర్యాంకు వచ్చింది.

**కోడూరి శ్రీహర్ష, ఎంసెట్ మెడికల్ 3వ ర్యాంకర్**

### కంప్యూటర్ సైన్స్‌లో రాణించాలి

కంప్యూటర్ సైన్స్‌లో రాణించాలన్నదే తన ధ్యేయమని ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగం ప్రథమ ర్యాంకర్ భోగి సూరజ్ కృష్ణ తెలిపారు. ముంబయిలోని ఐఐటిలో ఆ కోర్సును చేయాలన్నది తన కల అని చెప్పారు. గత నెల 30న విడుదలైన జెఇఇ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం, ఎంసెట్‌లో ఇంజినీరింగ్ విభాగంలోనూ మొదటి ర్యాంకు కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

**ఎంసెట్‌లో ఇంజినీరింగ్ స్టేట్ టాపర్ భోగి సూరజ్ కృష్ణ**

### కష్టపడి చదివాను

ఎంతో కష్టపడి ఎంసెట్‌లో 8వ ర్యాంకు సాధించానని కెవిఆర్ హేమంత్‌కుమార్ చెప్పారు. హేమంత్ విశాఖ నగరంలోని కంచరపాలెంలో నివాసముంటున్నాడు. తండ్రి పిడబ్ల్యూడి సెక్షన్‌లో అధికారిగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆలిండియా జేఇఇ మెయిన్స్ (సిబిఎస్ఇ)లో 2వ ర్యాంకు సాధించడు. ఈనెల 20న అడ్వాన్స్ ఎగ్జామ్ పూర్తయితే ఐఐటిలో జాయిన్ అయ్యేందుకు సిద్ధమవుతున్నాడు.

**కెవిఆర్ హేమంత్‌కుమార్ ఇంజినీరింగ్ 8వ ర్యాంకర్**

### ర్యాంక్ రావడం ఆనందంగా ఉంది



సాధారణ కుటుంబంలో జన్మించిన తాను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతో ఎంసెట్ మెడికల్‌లో ఐదో ర్యాంక్ సాధించానని రాఫియా కుల్సన్ తెలిపారు. తల్లిదండ్రులు కౌన్సిర్, ఎస్‌జె రియాజ్ అని, తండ్రి మంచాలు తయారు చేస్తూ తమను చదివించాడని ఆమె తెలిపారు. తాను 1 నుంచి 7వ తరగతి వరకు సెయింట్‌మేరీ పాఠశాలలో, 8 నుంచి 10వ తరగతి వరకు వాల్మీకి పాఠశాలలో చదివానని తెలిపారు. పదోతరగతిలో 10కి 10 పాయింట్లు సాధించానని, విజయవాడలోని శ్రీచైతన్య కళాశాలలో చేరి ఇంటర్‌లో 982 మార్కులు సంపాదించానని తెలిపారు. ప్రస్తుత ఎంసెట్ మెడికల్‌లో రాష్ట్రంలో 5వ ర్యాంక్ సాధించానని తెలిపారు.

**రాఫియాకుల్సన్, మెడికల్ 5వ ర్యాంకర్**

### కుటుంబ ప్రోత్సాహంతోనే..



మొదటి ప్రయత్నంలోనే 7వ ర్యాంకు రావటం చాలా ఆనందంగా ఉందని ఎంసెట్ మెడికల్ 7వ ర్యాంకర్ నల్లూరి వెంకట విజయకృష్ణ తెలిపారు. తన తండ్రి నల్లూరి మురళీకృష్ణ గుంటూరు మెడికల్ కాలేజీలో వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారని, అమ్మ నల్లూరి విజయశ్రీ గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. అక్క అచ్యుత కృష్ణశ్రీ గుంటూరు మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతోందని, కాలేజీకి క్రమం తప్పకుండా వెళ్లి, ఏరోజు సిలబస్ ఆరోజే పూర్తిచేశానని తెలిపారు. మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సూచనలతోనే ఈ ర్యాంకు సాధించగలిగానని అన్నారు.

**నల్లూరి వెంకట విజయకృష్ణ, మెడికల్ 7వ ర్యాంకర్**

### అన్నయ్య సూచనలు.. కాలేజీ ప్రోత్సాహంతో..



అన్నయ్య సూచనలు, కళాశాల సిబ్బంది ఇచ్చిన ప్రోత్సాహంతోనే ఈ ర్యాంకు సాధించగలిగానని ఎంసెట్ మెడికల్ 8వ ర్యాంకర్ నీలి వెంకట సాయి అమృత తెలిపింది. అన్నయ్యకు ఎంసెట్‌లో 11వ ర్యాంకు వచ్చిందని, తనకు టాప్‌టెన్‌లో ర్యాంకు రావటంపై కుటుంబంలో అందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు.

**నీలి వెంకట సాయి అమృత, మెడికల్ 8వ ర్యాంకర్**

### ర్యాంకును అమ్మకు అంకితమిస్తున్నా..



మాది నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతం. ఈ ర్యాంకును అమ్మకు అంకితమిస్తున్నాను. అమ్మ బ్లడ్ క్యాన్సర్‌తో చనిపోకముందు నువ్వు బైపిసి చేయలేవేమో.. పై చదువులను చదివించలేమేమో అంది. కానీ నేను చదవగలనమ్మా అన్నా. అమ్మ చనిపోయాక నాన్న నా ఇష్ట ప్రకారమే చదివిస్తున్నారు. శ్రీచైతన్యలో నాకు లభించిన ఉన్నత విద్య వల్ల నేనీ ర్యాంక్ సాధించగలిగాను. డాక్టర్ చేయాలని ఉంది. నాన్న సన్నకారు రైతు. నేను పట్టుదలగా డాక్టర్ చేయాలి.

**ఓవిఎస్ హర్షవర్ధనరెడ్డి, మెడికల్ 10వ ర్యాంకర్**

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Contact Numbers: Tel: +91 40 3980 4333; Fax: +91 40 3980 4320
E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
**Corporate Identity Number: L24239AP2005PLC047518**

**NOTICE**

Notice is hereby given, pursuant to Regulation 29 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that a meeting of the Board of Directors of the Company will be held on Thursday, 10th May, 2018, inter-alia, to consider and approve audited financial results of the Company for the quarter and financial year ended 31st March, 2018 and to recommend Dividend, if any, on Equity Shares for the year ended 31st March, 2018.

By Order of the Board
For **Laurus Labs Limited**
Sd/- **G.Venkateswar Reddy**
Company Secretary

Place: Hyderabad
Date: May 03, 2018

విద్యార్థుల వెన్నుతట్టి ఇచ్చిన ప్రోత్సాహం ! శోధన, సాధన, సంకల్పం కలసి నారాయణ సాధించిన అపూర్వ విజయం !

ఎంసెట్‌లో నారాయణ సాధించిన విజయాలే సాక్ష్యం !!

AP EAMCET 2018



1 – B SURAJ KRISHNA, H.T.No: 9847722103

2 – GATTU MYTRAYA, H.T.No: 9829621274

3 – P LOKESWAR REDDY, H.T.No: 9857723352

4 – G V SRIVARDHAN, H.T.No: 9869621305

5 – MULINTI SHAIK WAJID, H.T.No: 9849621587

6 – BASAVARAJU JISHNU, H.T.No: 9829621101

7 – A V PHANI VAMSINATH, H.T.No: 9869621075

9 – BODDAPATI YAGNESWAR, H.T.No: 9817722114

10 – MUKKU VISHNU MANOGNA, H.T.No: 9849621585

EAMCET ఇంజనీరింగ్‌లో 100లోపు ర్యాంకులు

11, 12, 13, 14, 15, 16, 17, 18, 20, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 31, 34, 35, 36, 39, 40, 42, 45, 48, 49, 51, 52, 53, 56, 57, 59, 60, 61, 62, 64, 65, 66, 67, 68, 69, 70, 71, 73, 74, 75, 76, 78, 79, 80, 81, 82, 83, 86, 88, 89, 93, 96, 97, 98

ఇంతటి అద్భుత విజయాల సాధనలో మాకు సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులకు, అకుంఠిత దీక్షతో బోధన చేసిన అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు.

నారాయణ సాధించిన ర్యాంకుల విశ్లేషణ

| ర్యాంకు రేంజెస్ | 2018 | ర్యాంకు రేంజెస్ | 2018 |
|---|---|---|---|
| <10 | 9 | <300 | 169 |
| <50 | 36 | <400 | 205 |
| <100 | 70 | <500 | 250 |
| <200 | 126 | <1000 | 430 |

in Association with Sri Sarvani Educational Society







ఈ ప్రకటనలో ఏవైనా ముద్రణా దోషాలు ఉంటే సహృదయంతో మా దృష్టికి తీసుకురాగలరు

SRAMAYEVA JAYATHE
THE NARAYANA GROUP
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com